# ఆ రచయిత కథ

చక్కటి కొటేషన్స్ విన్నా, ఎక్కడైనా చదివినా వాటిని వెంటనే నా "స్క్రాప్ బుక్"లో రాసుకోవడం అలవాటు. ఆ కొటేషన్ చదివినప్పుడుకానీ, రాసుకున్నప్పుడు కానీ, నాకు కాశీపతి గుర్తుకు రాలేదు. అప్పట్లో అతనితో పరిచయంవున్నా.

మళ్ళీ మొన్న పాత కొటేషన్స్ తిరగేస్తుంటే అది చదవగానే కాశీపతి వెంటనే నా స్మృతి పథంలో మెదిలాడు.

కాశీపతి పేరు నాకు కవితలు రాసే రచయితగా పుస్తకాల ద్వారా మాత్రమే పరిచయం. ఓ సారి ఓ వారపత్రిక యాజమాన్యం ఇచ్చిన డిన్నర్ పార్టీలో అతన్ని నాకు ఎవరో పరిచయం చేసారు హలో అంటే హలోతో ఆగిపోయింది మా పరిచయం. అతను తెలుగు సాహితీ ప్రపంచంలో ఓ గొప్ప రచయితగా మరో రెండేళ్ళలో గుర్తింపబడతారని నేనెన్నడు అనుకోలేదు.

కాశీపతి రాసిన ఓ నవల ఓ వారపత్రికలో ప్రచురింపబడి గుర్తింపు లేకుండా అచ్చయ్యే సీరియల్స్ జాబితాలో చేరింది మరోటిమరోటికూడా.

అకస్మాత్తుగా కాశీపతికి తెలుగు సాహితీ ప్రపంచంలో ఓ విశిష్ఠ స్థానం ఏర్పడింది అతను రాసిన ఓ నవల సీరియల్‌గా వస్తుండగా అది పాఠకులని ఆకర్షించడంతో, ఆ వారపత్రికఎడిటర్ దాన్ని హైలెట్ చేసాడు. బావున్న ఓ సీరియల్‌ని హైలెట్ చేసి, దాంతో పాటు ప్రచురింపబడే మిగతా సీరియల్స్ కన్నా అదే బావుంది అనే వుద్దేశాన్ని పాఠకుల్లో కల్గించడం కొందరు ఎడిటర్స్ వాడే ఆయుధం. ఇందుకు చాలామార్గాలున్నాయి. అలాంటి ఆయుధాన్ని కాశీపతి వరసగా రాసిన కొన్ని నవలలకి ఆ ఎడిటర్ వాడాడు

ఫలితంగా, త్వరలోనే కాశీపతి చక్కటినవలా రచయితగా గుర్తింపు తెచ్చుకున్నాడు. మిగతా వారపత్రికలకి అతను సీరియల్స్ ఇచ్చినా, ఈ పద్ధతి అక్కడ లేదు కనుక అవి "సాదా సీదా" గానే గుర్తింపబడ్డాయి.

కాశీపతి తెలుగు రచయితలలో తనే ప్రథమ స్థానం ఆక్రమించు కొన్నాననుకుంటున్న తరుణంలో, చాలా పత్రికలకి సీరియల్స్ అందించసాగాడు.

క్రమంగా వాటిలో ఏవీ పాఠకుల మన్ననలని పొందలేకపోయాయి. అతన్నిదివరకటి "సాదా సీదా" నవలలా కూడా లేవవి. పాఠకుల్లో కాశీపతి మీద రచయితగా వున్న అభిమానం క్రమంగా తగ్గసాగింది.

కొద్దిగా బేలెన్స్‌డ్‌గా రాస్తుంటే ఇలా అయివుండేది కాదు అను కున్నాను. ఒకేసారి నాలుగు వార పత్రికలకి, మూడు మాసపత్రికలకి మొత్తం ఏడు సీరియల్స్, రెండు డైరెక్ట్ నవలలు రాయగలిగే అతని ఓపికకే మనసులో మెచ్చుకున్నాను.

ఎవడో ఫోన్ చేసి ఆ వారం విడుదలయిన ఫలానా పత్రికలోని కాశీపతి సీరియల్ చదివి నా అభిప్రాయం చెప్పమని కోరాడు తెప్పించి చదివినాక షాక్ అయ్యాను మరో వారపత్రిక ఎడిటర్ పేరు చెప్పకుండా ఆయన్ని ఓ పాత్రగా ప్రవేశపెట్టి విమర్శించాడు। ఆ తర్వాత వరసగా విడుదలైన మిగతా రెండు వారపత్రికల్లోని కాశీపతి సీరియల్స్‌లో, ఓ నంబర్ వన్ రచయిత్రిని, ఓ పోటీ పబ్లిషర్‌ని, ఓ పత్రికా యజమానిని, విపరీతంగా విమర్శించాడు కొన్ని వ్యక్తిగతం, కొన్ని అందరికీ తెలిసిన లోపాలు.... పటిక సీసమైంది అనుకున్నాను.

పదిరోజుల తర్వాత విడుదలయిన కాశీపతి డైరెక్టు నవలలోని ఇతి వృత్తం కొందరు (పెళ్ళికాని) రచయిత్రులు గుర్తువచ్చేలా వారి సెక్సు కలాపాల వృత్తాంతం।। ఓ రచయిత్రి నించి కాశీపతికి లాయర్ నోటీస్ కూడా వచ్చింది. అలా ఎందుకు జరిగిందో వివరిస్తూ, క్షమాపణ కోరుతూ జవాబిచ్చాడు కాశీపతి

సాహిత్యాన్ని టోకు వ్యాపారంగా మార్చి తన పేరుని ఎరగా చూపాడు। ఛోటా రచయితలకు కొంత రుసుము చెల్లించి రాయించిన వ్రాత ప్రతులను తను ఫేర్ కాపీ చేసి, తన పేరుతో చలామణీ చేస్తున్నా

డన్నది ఇప్పుడు "తెలుగు సాహితీరంగానికి సంబంధించిన అందరికీ తెలిసిన విషయమే"

థామస్ పెయిన్ రాసిన ఆ కొటేషన్ని మరోసారి చదివాను.

"ఒక రచయిత కీర్తి ప్రతిష్ఠలను తగ్గించేది ఇతర రచయితలు కాదు అతని రచనలే అంతపని చేస్తాయి"

## సంయుక్త కోరిన కథ

పాప్యులర్ రచయిత బల్వంతరావు.

తన ఆఫీసులో స్టెనోకి ఇంగ్లీష్‌లో ఒక ఉత్తరము డిక్టేట్ చేసాడు.

డియర్ ఫ్రెండ్!

ఈ ఉత్తరం అందగానే ఒక పాతిక రూపాయలు నాకు వెంటనే మనిఆర్డర్ చేయవలసిందిగా కోరుతున్నాను రెండు నెలల్లో నీకు తీర్చబడుతుంది. "ఆంధ్రరత్న" వారపత్రికలో నా సీరియల్ నవల వస్తుంది చదువుతున్నావా?

యువర్స్ ట్రూలీ.

"............"

అతని లెటర్‌పాడ్ మీద స్టెనో పన్నెండు ఉత్తరాలను టైపు చేసింది బల్వంతరావు తన చిరునామాల పుస్తకం తీసి అందులోని ఆరు చిరునామాలలోంచి (తొంభై శాతంమంది అతని అభిమానులే) పన్నెండు ఎన్నికచేసి స్టెనోకి ఇచ్చాడు కవరమీద ఆ చిరునామాలను టైపుచేసి బల్వంతరావు సంతకం చేసిన ఉత్తరాలను వాటిల్లో వుంచి అతని వ్యక్తి